విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 03, ఏప్రిల్ -2025 4 పేజీలు

రెడ్ క్రాస్‌లో ఆటిజంపై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎమ్మెస్సార్ స్పాస్టిక్ సెంటర్‌లో బుధవారం ప్రపంచ ఆటిజం డే సందర్భంగా ఆటిజంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ ఆటిజం డేను నిర్వహించడం ద్వారా ఆటిజం చిన్నారుల తల్లిదండ్రులలో వారి యొక్క ఆరోగ్యం పై కనీస అవగాహన కలిగి ఉంటారని వాళ్లకు గల వివిధ సందేహాలను నివృతం చేసుకునేందుకు వీలు ఉంటుందన్నారు. దీనిపై చిన్నారుల తల్లిదండ్రులలో అవగాహన పెరగాలని పిల్లలలో ఇలాంటి సమస్యను గుర్తించిన వెంటనే సరైన చికిత్సలు అందించాలని అన్నారు. సెన్సరీ ఇంటిగ్రేషన్ థెరపీ, బిహేవియర్ థెరపీ, స్పీచ్ థెరపీ లాంటివి ఇలాంటి ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు అందించడం ద్వారా వీరి ప్రవర్తనలో మార్పులు గమనించవచ్చున్నారు.ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ పివి రెడ్డి మాట్లాడుతూ ఇది రోగం కాదని ఇది ఒక న్యూరోలాజికల్ డిజార్డర్ అని తెలియజేశారు ఇందులో ప్రధానంగా మూడు రకాలుగా ఉంటుందని మైల్డ్ ఆటిజం, మోడరేట్ ఆటిజం, సివియర్ ఆటిజం మందులు లేవని కేవలం ఫిట్స్ వచ్చే కొంతమంది చిన్నారులలో ఫిట్స్ కంట్రోల్ చేయడానికి మాత్రమే మందులు కలవన్నారు.ఈ కార్యక్రమంలో స్పాస్టిక్ సెంటర్ ప్రిన్సిపల్ గురునాధరావు, వైస్ ప్రిన్సిపల్, థెరపిస్ట్స్, స్పెషల్ ఎడ్యుకేటర్స్ పాల్గొన్నారు.

నేలటూరు ఫిషింగ్ జెట్టీ నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు : ముత్తుకూరు మండలం నేలటూరు పంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఫిషింగ్ జెట్టీని అదానీ కృష్ణపట్నం పోర్టు ప్రతినిధులతో కలిసి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి పరిశీలించారు. కృష్ణపట్నం రేవుద్వారా గతంలో ఈ ప్రాంత మత్స్యకారులు చేపల వేట సాగించేవారు ఓ వైపు పోర్టు, మరోవైపు థర్మల్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుతో మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు అదానీ కృష్ణపట్నం పోర్టు కంపెనీ ఇచ్చిన హామీ మేరకు రూ.17 కోట్లతో ఫిషింగ్ జెట్టీ నిర్మాణం చేపట్టారు ఏపీ మారిటైం బోర్డుతో చేసుకున్న ఒప్పందం మేరకు 300 మీటర్ల బ్రేక్ వాటర్ సామర్థ్యంతో 180 మీటర్ల పొడవైన జెట్టీ నిర్మాణం జరుగుతోంది.జెట్టీ నిర్మాణం పూర్తికావడానికి మరో15 కోట్లు అవసరమవుతుందిదానిని ఏపీ మారిటైం బోర్డు భరిస్తుంది.మరో10 రోజుల్లో ఆర్ అండ్ బీ, ఓడరేవుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో పాటు ఉన్నతాధికారు లందరినీ ఇక్కడికి తీసుకొస్తాను ఎన్నికల

2

ఆంధ్రప్రదేశ్‌కు ఎన్ని నూతన రైల్వే ప్రాజెక్టులు కేటాయించారు.?

పార్లమెంట్‌లో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్న

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వివరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు లోక్‌సభలో బుధ వారం వివిధ అంశాలపై ఆయన ప్రశ్నలు వేశారు. రాష్ట్రంలో ప్రతిపాదించిన, నిర్మాణంలో ఉన్న రైల్వే ప్రాజెక్టుల వివరాలు, ప్రస్తుతం వాటి స్థితి తెలియజేయాలన్నారు.అలాగే నూతనంగా కేటాయించబడిన, మంజూరు చేయబడిన, వినియోగించబడిన మొత్తం నిధుల వివరాలు ఆరా తీశారు. రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రణాళికలు ఉన్నాయా అని వివరాలు కోరారు.ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ సమాధాన మిచ్చారు. రైల్వే ప్రాజెక్టుల కేటాయింపు రాష్ట్రాలు, జిల్లాలవారీగా ఉండదని, రైల్వే జోన్ల వారీగా ఉంటుందన్నారు. రైల్వే ప్రాజెక్టులు చేపట్టడం అనేది దాని వ్యయం, కనెక్టివిటీ, ప్రత్యామ్నాయ మార్గాలు, రద్దీ, మార్గాల పెంపుదల, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర మంత్రిత్వ శాఖలు, పార్లమెంటు సభ్యుడు,ఇతర ప్రజాప్రతినిధులులేవనెత్తిన డిమాండ్లు, రైల్వే సొంత కార్యాచరణ అవసరాలు, సామాజిక-ఆర్థిక పరిస్థితులు వంటి వాటిపై ఆధారపడి ఉంటుందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దక్షిణ రైల్వే, దక్షిణ మధ్య రైల్వే, నైరుతి రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ల పరిధిలోకి వస్తుందన్నారు. రైల్వే జోన్ల వారీగా ప్రాజెక్టుల వివరాలు, వాటి ఖర్చు భారతీయ రైల్వే వెబ్సైట్‌లో అందుబాటులో ఉందన్నారు. ఈ జోన్ల పరిధిలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 2024 ఏప్రిల్ నాటికి నాటికి, మొత్తం 5,329 కి.మీ పొడవును కవర్ చేస్తూ, 73,743 కోట్ల విలువైన 41 రైల్వే ప్రాజెక్టులు(17 కొత్త లైన్లు 24 డబ్లింగ్) ప్రణాళిక/ఆమోదం/అమలు దశలో ఉన్నాయన్నారు. వీటిల్లో 1006 కి.మీల పొడవున 24,150 కోట్ల విలువైన పనులు ఇప్పటికే పూర్తయ్యాయని చెప్పారు. అలాగే 6764 కి.మీ గల 65 సర్వేలు(13 కొత్త లైన్ 52 డబ్లింగ్) గత మూడు సంవత్సరాలలో అంటే 2021-22, 2022-23, 2023-24 ప్రస్తుత సంవత్సరం 2024-25లో ఆంధ్రప్రదేశ్కుకేటాయించినట్లు చెప్పారు. 2014 నుంచిభారతీయ రైల్వేలకు నిధుల కేటాయింపులో గణనీయమైన పెరుగుదల ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో

2

కావలి పురపాలక సంఘం రికార్డు వసూళ్లు

ఆస్తి పన్నుల ద్వారా రూ. 9.41 కోట్లు వసూలు

విశాలాంధ్ర-కావలి : కావలి పురపాలక సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను మరియు ఖాళీ స్థలాల పన్నుల ద్వారా రికార్డు స్థాయిలో రూ. 9 కోట్ల 41 లక్షలు వసూలు చేసింది. ఇది గత ఆర్థిక సంవత్సరం (2023-24) కంటే ఏకంగా రూ. 158 లక్షలు అధికం కావడం విశేషం.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 50 శాతం అపరాధ రుసుము రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. కేవలం ఆరు రోజుల వ్యవధిలోనే (మార్చి 26, 2025 నుండి మార్చి 31, 2025 వరకు) పురపాలక సంఘం రూ. 1 కోటి 26 లక్షల భారీ మొత్తాన్ని వసూలు చేసింది. ఈ అనూహ్య స్పందన పురపాలక సంఘానికి మరింత ఉత్సాహాన్నిచ్చింది.ఈ సందర్భంగా పురపాలక సంఘ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అత్యధిక స్థాయిలో పన్ను వసూళ్లు చేయడంలో విశేష కృషి చేసిన రెవెన్యూ అధికారి పి. ఫణి కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు షేక్ షరీఫ్, యన్. సురేంద్ర, వార్డు పరిపాలనా కార్యదర్శులు, పన్ను వసూళ్లలో పాల్గొన్న ఇతర వార్డు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభి నందించారు.వారి నిరంతర శ్రమ, అంకితభావం వల్లే ఈ అద్భుతమైన ఫలితం సాధ్యమైందని ఆయన కొనియాడారు.

జిల్లా విద్యుత్ శాఖలో అవినీతి తిమింగలం...

మన్మధ రావుతో ప్రభుత్వానికి భారీ నష్టం

ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నేత బలిజేపల్లి

విశాలాంధ్ర-కావలి :జిల్లా విద్యుత్ శాఖ ఆదాయానికి అక్రమ మార్గంలో గండి కొడుతున్న ఎ.డి మన్మధ రావు పై చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకు అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నేత బలిజేపల్లి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.జిల్లాలోని విద్యుత్ శాఖలో రాపూరు లో సామాన్య హెల్పర్ గా విధులు చేపట్టిన సాధారణ వ్యక్తి మన్మధ రావు నేడు డివిజన్ స్థాయి అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ అనేక రకాలుగా శాఖను దోచుకున్న వైనం విద్యుత్ శాఖలో భారీ సంచలనం సృష్టించింది అని ఆయన పేర్కొన్నారు. శాఖలోని ఉద్యోగులను సహచర సిబ్బందిని ప్రజా నేతలను పక్కదారి పట్టించి కోట్ల రూపాయల దోచుకున్న వైనం పై అవినీతి నిరోధక శాఖ దృష్టి పెట్టాలన్న డిమాండ్లు భారీగా వెల్లినట్టు పేర్కొన్నారు. ఆయన అవినీతి వ్యవహారాల్లో కలిగిరిలో 2010 నుంచి 16 లో దాదాపు 1200 అక్రమ వ్యవసాయ కనెక్షన్ల పేరుతో నాలుగు కోట్ల రూపాయలు స్వాహా చేసినట్టు సమాచారం ఉందని అన్నారు.ఆ తర్వాత 2017 నుంచి సంగం మండలంలో కూడా ఇదే రీతిలో ఆయన దోపిడీ కొనసాగినట్లు ఫిర్యాదులు ఉన్నాయని ఆరోపించారు. బోగోలులో 93 వర్క్ ఆర్డర్లకు సంభందించి చేసిన అక్రమాలపై రికార్డులు గల్లంతు చేసిన ఘనత కూడా దక్కిందని అన్నారు. మర్రిపాడు ఎస్.ఎస్ లో ఒక వి సిడి బ్రేకర్ పెట్టకుండానే బిల్లు పంపించి విద్యుత్ శాఖను దోపిడీ చేసినట్లు విచారణలో తేలగా రికవరీ గా కొంత నగదు కూడా చెల్లించాడని వెంకటేశ్వర్లు ఆరోపించారు. మర్రిపాడు కెనాల్ వద్ద కనెక్షన్ల పేరుతో 10 లక్షల పైగా స్వాహా చేసినట్లు సమాచారం దీనిపై ఫిర్యాదుతో ఉన్నతాధికారులు నివేదికను తయారు చేసి పెట్టగా స్థానిక సబ్ ఇంజనీర్ ను భయాందోళన కు గురిచేసి ఆ రికార్డులన్నీ వర్షంలో తగలబెట్టిన వైనం విద్యుత్ శాఖ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. నెల్లూరు టౌన్ ఈస్ట్ ఒన్ లో ఉండి అపార్ట్మెంట్‌లకు ట్రాన్స్ఫర్లు ఏర్పాటు లో భారీగా దోచుకున్నారని ఆరోపించారు.దగదర్తి ఏర్ పోర్ట్ స్థలంలోని ట్రాన్స్ఫర్ లు అన్నీ నిబంధనలకు విరుద్ధంగా సంగంకు తరలించి సొమ్ము చేసుకున్నార నే ఆరోపణలు ఉన్నాయి అన్నారు. విద్యుత్ శాఖ ఏర్పాట్లపై భారీగా అవినీతికి పాల్పడినట్లు అధికారులు నిర్వహించే రికార్డులు కూడా కాల్చివేసి గల్లంతు చేసిన ఘనత ఈయనకే దక్కింది, విధులు నిర్వహించిన వివిధ ప్రాంతాలలో మెటీరియల్ గల్లంతుతో పాటు పలు కుంభకోణాలకు పాల్పడిన ఈయన ప్రస్తుత పరిస్థితి హోదా చూస్తే విద్యుత్ శాఖ మంత్రి కూడా ఆ విధంగా ఉండటం అనేది జిల్లాలో

2

కంపెనీలు 80% సిఎస్ఆర్ నిధులను స్థానికంగా ఖర్చు చేయాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : కంపెనీలు ప్రాజెక్టులు వచ్చేందుకు భూములను గ్రామాలను త్యాగం చేసిన స్థానిక గ్రామాల ప్రజల అభివృద్ధి కోసం కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను 80% స్థానికంగా ఖర్చు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని నేలటూరు పాలెం వద్ద నిర్మాణం ఆగిపోయిన మినీ ఫిషింగ్ హార్బర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ ఫిషింగ్ హార్బర్ గత ప్రభుత్వ హయాంలో కృష్ణపట్నం పోర్ట్ కంపెనీ సుమారు 17 కోట్ల రూపాయలతో నిర్మాణ పనులను చేసిందన్నారు. మిగిలిన పనులను మారి టైం బోర్డుఖర్చు చేయాల్సి ఉందన్నారు. అందువల్లే నిర్మాణం ఆగిందని తెలిపారు. అలాగే కృష్ణపట్నం, చిల్లకూరు మండలాల పరిధిలోని మత్స్యకారుల కొరకు నేలటూరు పాలెం వద్ద అవతలి గట్టు వద్ద మరో ఫిషింగ్ జర్నీ కూడా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు ముత్తుకూరు పంచాయతీనిఅన్ని విధాల అభివృద్ధి చేసేందుకు అదాని కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం దత్తత తీసుకోవడం జరిగింది అన్నారు. 12 వేల ఓట్లు ఉన్నాయి ఈ పంచాయతీ అభివృద్ధి చేయడం సంతోషంగా ఉందన్నారు.1.30 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆరోగ్య కేంద్రాలకు పరికరాలు అందిస్తున్న సెయిల్ కంపెనీకి అభినందనలు తెలిపారు.కృష్ణపట్నం రేవు ద్వారా గతంలో ఈ ప్రాంత మత్స్యకారులు చేపల వేట సాగించే వారన్నారు.ఓ వైపు పోర్టు, మరోవైపు థర్మల్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుతో మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.అదానీ కృష్ణపట్నం పోర్టు కంపెనీ ఇచ్చిన హామీ మేరకు రూ.17 కోట్లతో ఫిషింగ్ జెట్టీ నిర్మాణం చేపట్టారన్నారు.ఏపీ మారిటైం బోర్డుతో చేసుకున్న ఒప్పందం మేరకు 300 మీటర్ల బ్రేక్ వాటర్ సామర్థ్యంతో 180 మీటర్ల పొడవైన జెట్టీ నిర్మాణం జరిగిందన్నారు.జెట్టీ నిర్మాణం పూర్తికావ డానికి మరో రూ.15 కోట్లు అవసరమవుతుందని.దానిని ఏపీ మారిటైం బోర్డు భరిస్తుందన్నారు.మరో 10 రోజుల్లో ఆర్ అండ్ బీ, ఓడరేవుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో పాటు ఉన్నతాధికారులందరినీ ఇక్కడికి తీసుకొస్తానన్నారు. ఎన్నికల ముందు నుంచి ఆగిపోయిన జెట్టీ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న జెట్టీ ఒక్క నేలటూరు పంచాయతీ మత్స్యకారులకు మాత్రమే ఉపయోగపడుతుందని, మిగిలిన గ్రామాల వారి కోసం ఎదురుగా మరో జెట్టీ నిర్మించాలనే డిమాండ్ వచ్చిందన్నారు.చిల్లకూరు, వాకాడు, ముత్తుకూరు, తోటపల్లిగూడూరు మండలాల మత్స్యకారులతో పాటు కొడవలూరు, విడవలూరు మండలాలకు సంబంధించిన మత్స్య కారులకు ఉపయోగపడేలా మరో జెట్టీ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.వేలాది కుటుంబాలు తమకు తాతముత్తాలు

2

నూతన రైల్వే ప్రాజెక్టులు కేటాయించారు.?

(మొదటి పేజీ తరువాయి)

2009-2014 మధ్య రైల్వేలకు సంవత్సరానికి రూ.886 కోట్లు కేటాయిస్తే.. 2025-26 సంవత్సరానికే ఆంధ్రప్రదేశ్‌కు రూ.9417 కోట్ల విలువైన ప్రాజెక్టుకు కేటాయించామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ, అటవీ క్లియరెన్స్, అనుమతులు, భౌగోళిక పరిస్థితులు, ప్రాజెక్ట్/స్థలం ప్రాంతంలో శాంతిభద్రతల పరిస్థితి, పని సమయం,నిర్దిష్ట ప్రాజెక్ట్ కోసం పనిచేసే సమయం వంటి అంశాలు ఇక రైల్వే ప్రాజెక్టుల పూర్తిఅనేది ఆధారపడి ఉంటుందన్నారు. వివిధ రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు జోనల్ రైల్వేలు,ఇండియన్ రైల్వే సామాజిక మాధ్యమాల్లో ఉంచబడుతుందన్నారు.

నేలటూరు ఫిషింగ్ జెట్టీ నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ముందు నుంచి ఆగిపోయిన జెట్టీ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాను ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న జెట్టీ ఒక్క నేలటూరు పంచాయతీ మత్స్యకారులకు మాత్రమే ఉపయోగ పడుతుందని, మిగిలిన గ్రామాల వారికోసం ఎదురుగా మరో జెట్టీ నిర్మించాల నేడిమాండ్ వచ్చింది.చిల్లకూరు, వాకాడు, ముత్తుకూరు, తోటపల్లిగూడూరు మండలాల మత్స్యకారులతోపాటు కొడవలూరు, విడవలూరు మండలాలకు సంబంధించిన మత్స్యకారులకు ఉఫయోగ పడేలా మరో జెట్టీ నిర్మాణానికి కృషి చేస్తాం.వేలాది కుటుంబాలు తమకు తాతముత్తాలు ఇచ్చిన భూములు, ఆస్తులను ప్రాజెక్టుల నిర్మాణం కోసం అప్పగించి నిర్వాసితులయ్యారు.భూములను కోల్పోవడమే గాక కాలుష్యం బారిన పడుతున్నారు.నేలటూరు పునవాస కాలనీల నిర్మాణాలు గత ఐదేళ్లలో నిలిచిపోయాయి. టీడీపీ కూటమి ప్రభుత్వం రాగానే మళ్లీ పనులు మొదలుపెట్టాం.అదానీ కృష్ణపట్నం పోర్టు, సేయిల్ కంపెనీ, ఏపీ జెన్ కోలు ఈ ప్రాంతానికి వచ్చాయని సంతోషించాలో, ఈ ప్రాంత ప్రజలు కష్టాలు పడుతున్నారని బాధపడాలోతెలియని పరిస్థితిలోఉన్నాం. 18 వేల మంది జనాభా కలిగిన ముత్తుకూరు మేజర్ పంచాయతీని దత్తత తీసుకున్న అదానీ కృష్ణపట్నం పోర్టు కంపెనీకిఅలాగే అదానీ మంచి మనస్సుతో పోర్టులో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించాలని కోరుతున్నాం. వ్యవసాయ ఉత్పత్తులు, రొయ్యలు,చేపలతోపాటుఇతర ఉత్పత్తులు, పరికరాల ఎగుమతులు,దిగుమతులకు పోర్టు ద్వారా అవకాశం కల్పించాలని విన్నవిస్తున్నాం. ఎస్ఈఐఎల్ కంపెనీ సర్వేపల్లి నియోజకవర్గంలోని ఆస్పత్రులకు రూ.1.30 కోట్ల సీఎస్ఆర్ నిధులతో వివిధ రకాల పరికరాలు అందజేస్తుండటం ఆనందదాయకం. రెండు మూడు రోజుల్లోనే ఆరోగ్య కేంద్రాలకు ఆ పరికరాలు అప్పగించనున్నారు ఆయా కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధుల్లో 80 శాతాన్ని ఈ ప్రాంత ప్రజల కోసం ఖర్చు చేయాలని విజప్తి చేస్తున్నాం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

నిధులను స్థానికంగా ఖర్చు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన భూములు, ఆస్తులను ప్రాజెక్టుల నిర్మాణం కోసం అప్పగించి నిర్వాసితులయ్యారని తెలిపారు.భూములను కోల్పోవడమే గాక కాలుష్యం బారిన పడుతున్నారు.నేలటూరు పునవాస కాలనీల నిర్మాణాలు గత ఐదేళ్లలో నిలిచిపోయాయి. టీడీపీ కూటమి ప్రభుత్వం రాగానే మళ్లీ పనులు మొదలు పెట్టామన్నారు.అదానీ కృష్ణపట్నం పోర్టు, సెయిల్ కంపెనీ, ఏపీ జెన్ కోలు ఈ ప్రాంతానికి వచ్చాయని సంతోషించాలో, ఈ ప్రాంత ప్రజలు కష్టాలు పడుతున్నారని బాధపడాలో తెలియని పరిస్థితిలో ఉన్నామన్నారు.18వేల మంది జనాభా కలిగిన ముత్తుకూరు మేజర్ పంచాయతీని దత్తత తీసుకున్న అదానీ కృష్ణపట్నం పోర్టు కంపెనీకి అభినందనలు తెలిపారు. అలాగే అదానీ మంచి మనస్సుతో పోర్టులో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించాలని కోరుతున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తులు, రొయ్యలు, చేపలతో పాటు ఇతర ఉత్పత్తులు, పరికరాల ఎగుమతులు, దిగుమతులకు పోర్టు ద్వారా అవకాశం కల్పించాలని కోరారు. సెయిల్ కంపెనీ సర్వేపల్లి నియోజకవర్గంలోని ఆస్పత్రులకు రూ.1.30 కోట్ల సీఎస్ఆర్ నిధులతో వివిధ రకాల పరికరాలు అందజేస్తుండటం ఆనందదాయకం. రెండు మూడు రోజుల్లోనే ఆరోగ్య కేంద్రాలకు ఆ పరికరాలు అప్పగించనుందన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం పోర్టు ప్రతినిధులు పిఆర్ హెడ్ వేణుగోపాల్, మండల పార్టీ కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, వాయిల జనార్ధన్, మునిరెడ్డి, ఈశ్వరయ్య, కావలి విజయ్ కుమార్ ,శోభన్, దాసరీ రమేష్, పట్టపూ రమేష్, వాంకిల సీనయ్య, నర్సారెడ్డి, విక్రం రెడ్డి, కృష్ణారెడ్డి, నక్క మోహన్ రావు, రవి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యుత్ శాఖలో అవినీతి తిమింగలం...

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది నోళ్ల మీద నానుతోందని వెంకటేశ్వర్లు ఆరోపించారు.. ప్రస్తుతం జిల్లాలో ఒకే డివిజన్‌లో ఎక్కువ సంవత్సరాలు విధులు నిర్వహిస్తూ ఉంటూ అధికార పార్టీ నేతలకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ హవా సాగిస్తున్న ఈయన అవినీతితో జిల్లా విద్యుత్ శాఖ కుదేలవుతున్న విషయంపై రాష్ట్ర ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.అవినీతి వ్యవహారాలకు నేటి చంద్రబాబు ప్రభుత్వం అయినా చెక్ పెట్టాలని డిమాండ్ చేశారు.

సినియారిటీ లిస్ట్ లు మెరిట్ కమ్ రోష్టర్ ప్రకారం రూపొందించి రిజర్వ్ కేటగిరీ చేయాలి :బిటీఏ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :జిల్లాలో ప్రస్తుతం విడుదల చేసిన ఉపాధ్యాయుల సినియారిటీ లిస్టులు కేవలం మెరిట్ ప్రకారంరూపొందించడంజరిగింది.ఈవిధంగా చేస్తే రిజర్వ్ కేటగిరీలో సెలెక్ట్ అయిన ఎస్సీ,ఎస్టీ ,బీసీ అన్ని వర్గాల మహిళా ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.ఇది పదోన్నతులలో ఇప్పటివరకు జరిగిన విధానానికి విరుద్ధం.కావున సామాజిక న్యాయ సూత్రానికి అనుగుణంగా ఉన్న జి.ఓ నంబర్ 90 ప్రకారం మెరిట్ కమ్ రోష్టర్ విధానంలోనే సినియారిటీ జాబితాలు రూపొందించి, ఎస్సీ,ఎస్టీ,బీసీ అన్ని వర్గాల మహిలా ఉపాధ్యాయులకు న్యాయం చేయవలసినదిగా బిటీఏ నెల్లూరు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మని సుబ్బు మాస ప్రసాద్ నాయకత్వంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం సమర్పించి సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ మనోజ్ కుమార్, పంతగాని లక్ష్మయ్య, రాష్ట్ర కార్యదర్శి జి మల్లికార్జున రావు, జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు అన్నపల్లి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు రాజశేఖర్, డి రమణయ్య, లతోపాటు వివిధ మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

జనిగర్ల నాగరాజు యాదవ్ ను అభినందించిన మండల నేతలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలానికి చెందిన జన్గర్ల నాగరాజు యాదవ్ బుధవారం విజయవాడలో యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వలేటివారిపాలెంమండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం సీనియర్అడ్వకేట్ పెగడ శ్రీనివాసులు క్లస్టర్ 1 ఇంచార్జ్ ఘట్టమనేని లక్ష్మీనరసింహం క్లస్టర్ 2 ఇన్చార్జ్ కాకుమాని హర్ష కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెగడ నరసింహారావు బుధవారం విజయవాడలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

భూమి రి సర్వే పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలం లోని బద్దవోలు గ్రామంలో బుధవారం భూ రి సర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా తాసిల్దార్ శ్యాంసుందర్ రాజు మాట్లాడుతూ రైతులకు ఇటువంటి అనుమానాలకు, ఇబ్బందులకు, తావు లేకుండా పక్కాగా భూ సర్వే నిర్వహిస్తామని, తెలిపారు. ఈ కార్యక్రమంలో రి సర్వే డ్యూటీ మంజుల, మండల సర్వేర్ హదరత్తయ్య,వీఆర్వోలు కరుణాకర్, దొరసానమ్మ, ప్రజలు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ సోము వీర్రాజును కలిసిన వాసిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన సందర్భంగా మనుబోలు మండలం వెంకన్నపాలెం గ్రామ బిజెపి నాయకులు వాసిరెడ్డి రామిరెడ్డి ఎమ్మెల్సీ వీర్రాజును బుధవారం కలసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు.

కళారత్న(హంస) అవార్డ్ గ్రహీత మాధవరావును అభినందించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణానికి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు వేముల పాటి మాధవరావుకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పురస్కారం కళారత్న(హంస)అవార్డును రాష్ట్రముఖ్యమంత్రినారా చంద్ర బాబు నాయుడు, సాంస్కృతిక శాఖమంత్రి కందుల దుర్గేష్‌లు ఆదివారం ఉగాదికార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్బంగా మాధవరావు తనను గుర్తించి అవార్డు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ సాంస్రృతిక శాఖకు సహకరించిన శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. అవార్డ్ తీసుకొని కావలికి వచ్చి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కలిసి వారికి అవార్డు చూపించి వారి మన్ననలు పొందడం జరిగిందని మాధవరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు 13వ టిడిపి ఇంచార్జ్ పోతుగంటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మకాలు సక్రమంగా జరగాలి: సర్పంచ్ మల్లికార్జున

విశాలాంధ్ర-విడవలూరు: గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం అమ్మకాలు సక్రమంగా జరగలేదని వారిని సర్పంచ్ రావేల మల్లికార్జున మండల సభ దృష్టికి తీసుకెళ్లారు బుధవారం విడవలూరు మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలు ఏ కుల శేషమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రావిళ్ళ మల్లికార్జున మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో పనిచేసే సిబ్బంది కారణంగా ధాన్యం అమ్మకాలు సరిగా జరగా లేదని వారిని తొలగించి కొత్తవారిని నియమించాలని ఆయన సమ దృష్టికి మల్లారెడ్డి పాలెం ఎంపీటీసీ సభ్యులు కుడుమల మోహన్ మాట్లాడుతూ మా గ్రామంలో రోడ్లను దారులను ఆక్రమణదారులు ఆక్రమించి ఉన్నారని వాటిని సర్వే చేసి తొలగించాలని ఆయన కోరారు. తాసిల్దారు చంద్రశేఖర్ జవాబు ఇస్తూ ఇప్పటికే విఆర్ఓ ఆర్ఐను సర్వేయర్ ను పంపడం జరిగిందని ఆయన తెలిపారు ఇంకా ఈ సభలో ఆయా శాఖల అధికారులు ఆ శాఖల గురించి సభ ముఖంగా తెలియజేశారు ఈ సభలో ఎంపీడీవో నగేష్ కుమారి తాసిల్దార్ చంద్రశేఖర్, పిఆర్ఏఈ శ్యాంసుందర్ రెడ్డి ఆర్డబ్ల్యూషన్ జగదీష్ బాబు హౌ సింగ్ ఏ వెంకటేశ్వర రెడ్డి వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య ఏపీఎం వెంకమ్మ మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

పాస్టర్లు కందుకూరు పట్టణంలో భారీ నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విశారణ జరిపించాలని పాస్టర్లు కందుకూరు లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని పామూరు రోడ్డు మలుపు వద్ద గోనుగుంట తిమోతి ఆధ్వర్యంలో ప్రారంభమైంది ఈ ర్యాలీ పట్టణంలో పామూరు రహదారి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఏవోకు వినతిపత్రం అందజేశారు.అనంతరం తిమోతి ప్రభాకర్ ఆంటోనీ బాబులు మాట్లాడుతూ ప్రవీణ్ మృతికి కొంతమంది వ్యక్తులు చంపేస్తామని బెదిరించారని ఆ అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ మృతి పై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పోలీస్ శాఖ అధికారులపై ఉందని అన్నారు మన దేశం అన్ని మతాలకు సమాన గౌరవం ఉందని ఆ దిశగా ఒక మతానికి చెందిన ప్రవీణ్ మృతి వెనుక వాస్తవాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని సమగ్ర విసర్జన జరిపి వాస్తవాలను అందించి ప్రభుత్వాలు మన రాజ్యాంగం ద్వారా లభించిన లౌకిక రాజ్యం మనదని నిరూపించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు పాస్టర్లు జకరయ్య పి తిమోతి జి మాథ్యూ ఎన్ నాటియల్ బి జాన్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ మరమ్మత్తులకు రూ.15 లక్షలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయం మరమ్మతులకు 15 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ జిల్లా పరిషత్ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయని సామాజిక వేత్త వెంకటేశ్వర్లు తెలిపారు. ఈమెర కాయనం విలేకరులతో మాట్లాడుతూ తాను ఎప్పుడు అధికారులకు గాని వ్యవస్థ కాని ఇబ్బంది కలిగించే వాడిని కాదని తెలిపారు. కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం సరైన కాలుష్య నియంత్రణకు అవసరమైన ఏర్పాట్లు చేయకపోవడం, గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయకపోవడం వలన తాను గతంలో పోర్టు పై జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళ్లడం జరిగింది అన్నారు. అలాగే అధికారులు రికార్డులను కూడా సక్రమంగా నిర్మించకపోవడంతో తాను గతంలో విజిలెన్స్ ఎంక్వయిరీ కోరడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు అవసరమైన నిధులను వారికి ఏ విధంగా వినియోగించాలి అవి సక్రమ మార్గంలో జరిగాయా లేదా అని విషయాలను మాత్రమే తాను పరిశీలించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఇటీవల మండల పరిషత్ కార్యాలయానికి తాను వచ్చినప్పుడు కార్యాలయం వర్షం వచ్చినప్పుడు వర్షపు నీరు స్లాబ్ నుండి ఉరుస్తూ కనిపించిందని దీనికి మరమ్మత్తులు చేయాలని తాను ముఖ్యమంత్రి పేషికి, జిల్లా కలెక్టర్లకు అర్జీలు పెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే మండల పరిషత్ కార్యాలయం మరమ్మతులకు 15 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ద్వారా మండల పరిషత్ కార్యాలయానికి ఆదేశాలు పంపడం జరిగిందన్నారు. అయితే ఈ భవన నిర్మాణం పూర్తిగా పగలగొట్టి చేయకుండా పాక్షిక మరమ్మతులు చేసి సరిపోతుందని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు తెలపడంతో ఈ కార్యాలయానికి ఈ మొత్తం మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. అయితే ఈ నిధులు మండల పరిషత్ గ్రాండ్ నుండి ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుందని అంత మొత్తం ఒకే పనికి ఉపయోగించడం వల్ల మండల పరిధిలో మరికొన్ని పరులకు ఇబ్బంది కలిగే ప్రమాదం లేకపోలేదు.

అగ్నివీర్‌కు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర నెల్లూరు (కలెక్టరేట్) :ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల నుంచి అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ 2025-26 కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తూ అభ్యర్థుల కోసం రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించినట్లు గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం కల్నల్ పునీత్ కుమార్ తెలిపారు.అగ్నివీర్స్‌లోని వివిధ కేటగిరీలలోకి రిక్రూట్‌మెంట్ కోసం రిజిస్ట్రేషన్ www.joinindianarmy.nic.in ద్వారా చేయవచ్చునన్నారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ 10 ఏప్రిల్ 2025 అని, ఒక అభ్యర్థి ఇప్పుడు అగ్నివీర్‌లో రెండు వేర్వేరు కేటగిరీల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌ని తొలిసారిగా తెలుగుతో సహా 13 భాషల్లో నిర్వహిస్తున్నామన్నారు. అన్ని కేటగిరీలకు మెరిటోరియస్ క్రీడాకారులకు మరియు అగ్నివీర్ టెక్నికల్ కేటగిరీకి డిప్లొమా అర్హత పొందిన అభ్యర్థులకు కూడా బోనస్ మార్కులు ఇవ్వబడతాయని చెప్పారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన ఆసక్తిగల అభ్యర్థులందరూ అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్ , అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్, అగ్నివీర్ స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తామని, అగ్నివీర్‌గా సైన్యంలో రిక్రూట్‌మెంట్ కోసం మధ్యవర్తులను ఆశ్రయించవద్దని గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం కల్నల్ పునీత్ కుమార్ తెలపారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన కె.నాగబాబు అళహరి సుధాకర్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కావలి :జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కే.నాగబాబు శాసన మండలి సభ్యులుగా బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కావలి నియోజకవర్గం జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిలల తరుపున వారికి ఇంచార్జి అళహరి సుధాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ తరుపున శాసన మండలి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మా అన్న జనసేన పార్టీ తరుపున ఎమ్మెల్సీగా 2019 లో పోటీ చేసి 2025 లో పొత్తులో భాగంగా తను నిలబడాల్సిన సీటు వదులుకొని కేవలం పార్టీ కోసం పని చేసి పవన్ కళ్యాణ్ అన్న అయినప్పటికీ వారిని పార్టీ అధ్యక్షుడిగానే జనసైనికుడిలా పనిచేసి ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చెయ్యడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. వారికి మా కావలి నియోజకవర్గం తరుపున ప్రతి జనసేన నాయకుడి తరుపున వీరవనితలు, జనసైనికుల తరుపున వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుకుంటూ అదే విధంగా శాసన మండలిలో జనసేన పార్టీ తరుపున హరిప్రసాద్ తో పాటు నాగబాబు ఇద్దరు ఉండడము పార్టీకి ఎంతో బలము మరియు ప్రజలకు ఉపయోగపడుతుంది అని తెలిపారు.

డ్రైనేజీ వ్యర్ధనీరు సైడు కాలువలోకి.!

-దుర్గంధంతో ప్రజల ఇబ్బందులు..నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : స్థానిక బీఈడీ కళాశాల సమీపంలోని స్వీట్ అంగడి ఎదురుగా, నూతనంగా నిర్మించిన ఓ ఇంటి డ్రైనేజీ వ్యర్ధనీరు, సైడు కాలువలోకి వెళ్లేలా ఆ యాజమాన్యం నిర్మించారు. ఆ ఇంటి బయట సైడు కాలువకు డ్రైనేజీ వ్యర్ధనీరు పెద్ద పైపులు గుండా వెళ్లేలా నిర్మాణం చేపట్టారు. ముఖ్యంగా సైడు కాలువను నాపరాళ్లు, సిమెంటుతో గట్టి నిర్మాణం (ర్యాంపు, ఏటవాలు నిర్మాణం) ద్వారా మూయించి వేశారు. ఆ ప్రాంతమంతా, నివాస ప్రాంతం అవడంతో ఆ చిన్న సైజు కాలువ గుండా మురికి నీరు, సమీపంలోని బిఈడి కాలేజ్ వద్దనున్న పెద్ద సైడు కాలువలోకి వెళ్లాల్సి ఉంది. ఈ నివాసాల వద్దనున్న చిన్న సైడు కాలువకు ఇటువంటి ఆక్రమణ కట్టడాల వల్ల వ్యర్థ నీరు, పెద్ద కాలువ లోకి కలవకుండా నాపురాళ్ల కింద నిలిచిపోయి దుర్గంధం వెదజల్లు తోంది. పలుచోట్ల సైడు కాలువ నుంచి నాపరాళ్ల పైకి వ్యర్ధనీరు పొంగి రోడ్లపైకి వస్తున్నాయి. తద్వారా వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే వ్యర్ధనీరు కారణంగా ఆ ప్రాంతంలో దోమలు విభ్రంభిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు కారణమవుతుంది. ఇప్పటికే పలువురు విష జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి కట్టడాలను కట్టడి చేయాల్సిన సంబంధిత అధికారులు, ఆయా నిర్మాణాల యాజమాన్యాలతో లాలూచీ పడుతున్నారని విమర్శలున్నాయి. సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు నిమ్మకు నీరెక్కినట్లు వ్యవ హరిస్తుండడం ఎంత వరకు సబబు అని ఆ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

జగ్జీవన్‌రామ్ యంతిని జయప్రదం చేయండి:ముఖ్య కార్యనిర్వహణాధికారి విద్యారమ

విశాలాంధ్ర నెల్లూరు (కలెక్టరేట్) : బాబు జగజ్జీవన్8 రావు జయంతి సందర్భముగా ఉదయం 10.30 గం.లకు కార్యాలయమునకు సిబ్బంది హాజరు కావాలని కార్యనిర్వహణాధికారి విద్యారమ తెలిపారు. 5న శ్రీ బాబు జగజ్జీవన్ రావు వారి జయంతి సందర్భముగా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయము, నెల్లూరులో నిర్వహించబడు కార్యక్రమానికి యావన్మంది సిబ్బంది ఉదయం 10.30 గం.లకు ముఖ్య కార్యనిర్వా హణాధికారి, ఆధ్వర్యములో జరుగు కార్యక్రమమునకు తప్పక హాజరు కావలసినదిగా కార్యనిర్వాహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు

నూతన భవనంలోకి వివేకానంద స్కూల్

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండల కేంద్రంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ ముస్లిం వీధిలోని గతంలో శ్రీ చైతన్య స్కూలు ఉన్న భవనంలోకి బుధవారం మారింది. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సుధీర్ మాట్లాడుతూ ఇప్పటివరకు రేకుల షెడ్లలో స్కూలు నడపడం జరిగిందని, అందువల్ల విద్యార్థులు కొంతమేర ఇబ్బంది పడే వారిని, విద్యార్థులు తల్లిదండ్రులు సైతం మరో భవనానికి స్కూలు మారిస్తే బాగుంటుందని సూచించడంతో పక్కనే ఉన్న ముస్లిం వీధిలోని మూడంతస్తుల భవనంలోకి స్కూలును మార్చడం జరిగిందన్నారు. ఇక్కడ విద్యార్థులకు కూడా ఉన్నాయని ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన తెలిపారు. మొత్తం మూడు అంతస్తులు ఉన్నందున వచ్చే విద్యా సంవత్సరం నుండి పదవ తరగతి వరకు ఎక్స్టెన్షన్ చేయాలన్న ఆలోచనలో ఉన్నట్టు ఆయన తెలిపారు. అలాగే గ్రామస్తులు, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు కూడా గతంలో తమకు ఇచ్చిన సహకారాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. ఈ నూతన భవనాన్ని స్థానిక టిడిపి నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. అలాగే మండల పార్టీ కార్యదర్శి నీలం మల్లికార్జున గారు ఈ స్కూలు పక్కా భవనంలోకి మారడం వల్ల సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన అశోక్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం లో రిలయన్స్ ఇండస్ట్రీస్ బయోగేస్ భూమి పూజకు బుధవారం ముఖ్య అతిధి గా వచ్చిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ని నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

నేడు స్వర్గీయ చెన్ను బాలకృష్ణా రెడ్డి ద్వితీయ వర్ధంతి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మండల ప్రజల హృదయాల్లో నిలుచుండి పోయిన స్వర్గీయ చెన్ను బాలకృ ష్ణా రెడ్డి ద్వితీయ వర్ధంతి తానంచర్లలోని చెన్ను గార్డెన్స్‌లో ఈనెల 3 వ తేది గురువారం నిర్వహించబడునని కుటుంబ సభ్యులు తెలిపారు.

పోలేరమ్మ దేవస్థానం వద్ద ఘనంగా అన్నదానం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ :స్థానిక మనుమ సిద్ది నగర్ సమీపంలోని, సాయినగర్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ దేవస్థానంలో ఉగాది ఉత్సవాలలో భాగంగా అన్నదానం కార్యక్రమం నిర్వాహకులు అత్తిమూరు చిన్నా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి పోలేరమ్మ అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ (అన్నదానం) కార్యక్రమాన్ని ఉదయకర్త రామా ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, తిరువత్తూరు శివశంకర్, కనగలూరు వెంకటేశ్వర్లు (స్వామి), వేలూరు సుధాకర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఒంటి పూట బడులు నిర్వహించని పాఠశాలలపై చర్యలు

పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ డిమాండ్

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలులు దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ,,ప్రైవేటు పాఠశాలలు ఒంటి పూట బడులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసినప్పటికీ, కందుకూరు పట్టణంలో ఈ ఆదేశాలు ఎవరు పాటించకుండా, అన్ని ప్రైవేట్ పాఠశాలలు రెండు పూటలా బడులు నిర్వహిస్తున్నాయని, దీని నివారించాల్సిన డిప్యూటీ డీఈవో, ఇద్దరూ ఎంఈఓ లు చోద్యం చూస్తున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ)రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్ ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఎంఈఓ, డిప్యూటీ డిఈఓ ఒంటిపూట బడులు నిర్వహించని పాఠశాలను తనిఖీ చేసి, వారి గుర్తింపు రద్దు కు సిపార్సు చేయాలని డిమాండ్ చేశారు..

అవగాహనతోనే ఆటిజం దూరం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :అవగాహనతోనే ఆటిజం దూరం అవుతుందని ఐ ఈ ఆర్ పి కూనం ఉదయలక్ష్మి అన్నారు. స్థానిక యిస్కాలవారివీధి ప్రాథమిక పాఠశాలలో భవితా కేంద్రంలో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా హెచ్ఎం ఆర్. వేదవతి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐఈఆర్ పీ ఉదయలక్ష్మి మాట్లాడుతూ జన్యుపరమైన కారణాలతో ఆటిజం వ్యాధి వస్తుందని, ఇలాంటి పిల్లల మానసిక ఎదుగుదల సరిగ్గా జరగక సాధారణ జీవితం గడపడం కష్టమవుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో గడపకపోవడం కూడా ఆటిజం సమస్యకు కారణం కావచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ కోటేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ప్రత్యేకావసరాలు గల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిపాలన సౌలభ్యం కోసమే బదిలీలు - కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు నగర పాలక సంస్థ పరిపాలన సౌలభ్యం కోసం,వివిధ విభాగాల పనితీరును క్రమబద్ధీకరించడానికి పలువురు సూపరింటెండెంట్ లను బదిలీలను చేపట్టినట్టు కమిషనర్ సూర్య తేజ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. విపద్మావతి సూపరింటెండెంట్ ను ఇంజనీరింగ్ సెక్షన్ నుంచి ఎలక్షన్ విభాగానికి,ఎవిసులోచన సూపరింటెండెంట్ ను పబ్లిక్ హెల్త్ విభాగం/ ఇంచార్జ్ సూపరింటెండెంట్ మెప్మా నుంచి రెవెన్యూ విభాగానికి, కె.పద్మ సూపరింటెండెంట్ ను టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి హౌసింగ్ విభాగానికి, మునిరత్నం సీనియర్ అసిస్టెంట్ ను జి.ఎస్వర్క్ డబ్ల్యూ ఎస్ విభాగం నుంచి ఇంచార్జ్ సూపరింటెండెంట్ టౌన్ ప్లానింగ్ విభాగానికి, పి. శ్రీనివాసులు సూపరింటెండెంట్ ను రెవెన్యూ విభాగం నుంచి పబ్లిక్ హెల్త్ విభాగానికి/ఇంచార్జ్ సూపరింటెండెంట్ గా మెప్మా విభాగానికి, బి.విజయ సీనియర్ అసిస్టెంట్ ను ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ విభాగం నుంచి ఇంచార్జ్ సూపరింటెండెంట్,జి ఎస్ డబ్ల్యూ ఎస్ విభాగానికి,ఎన్ నరేంద్ర సూపరింటెండెంట్ ను కమాండ్ కంట్రోల్ విభాగం నుంచి ఇంజనీరింగ్ విభాగానికి,జిబాల సుబ్రహ్మణ్యం సీనియర్ అసిస్టెంట్ ను హౌసింగ్ విభాగం నుంచి మెప్మా విభాగం సీనియర్ అసిస్టెంట్ గాబదిలీలు చేస్తూకమిషనర్ ఉత్తర్వులనుజారీ చేశారు.అలాగేనెల్లూరు నగర పాలక సంస్థలో జూనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్నసివిఎస్ కిరణ్,టిరవికుమార్ ఎల్ పివర ప్రసాద్ లకు సీనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కమిషనర్ సూర్య తేజ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు.

డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - నెల్లూరు(కలెక్టరేట్):దార్శనికుడు, పరిపాలనధక్షుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాన్ని ఈనెల 5న నెల్లూరు నగరం నందు జరుపబడును అని కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు.5న ఉదయం 9-00 గంటలకు నెల్లూరు నగరం వేదయపాలెం సెంటర్ నందుగల డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పుష్పమాలంకరణ జరుగుతుంది, తదుపరి ఉదయం 10-00 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన ప్రాంగణంలో జయంతి ఉత్సవ సభ జరుగును. ఈ జయంతి ఉత్సవ సభకు జిల్లాలోని అందరూ ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, అనధికారులు విద్యార్ధులు ప్రజలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ పత్రిక ముఖంగా తెలియజేయాజేశారు.

కొలనుకుదురులో జోరుగా బెల్టు షాపులు :నిద్రావస్థలో ఎక్సైజ్ శాఖ

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం కొలనుకుదురు గ్రామంలో బెల్ట్ షాపు జోరుగా సాగుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. గ్రామస్తులు రాకపోకలు సాగించాలన్న మందు బాబుల తాకిడికి భయాందోళన గురవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఉదయ ఆరో గంట నుండి రాత్రి 11:00 వరకు మద్యం విక్రయాలు బెల్ట్ షాపులో చేస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. అంతేకాకుండా బెల్ట్ షాప్ కి తోడు నిబంధనలకు విరుద్ధంగా పక్కనే కూల్ డ్రింక్ షాప్ నడుపుతున్న బెల్ట్ షాప్ నిర్వాహకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై కూడా విమర్శలు వస్తున్నాయి. గ్రామంలో ఎన్నడూ లేని విధంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్న అధికారులు గానీ నాయకులు గానీ పట్టించుకోకపోవడం గమనార్హం. గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహణపై ప్రజాసంఘాలు జిల్లా ఎస్పీని కలిసేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. గత ప్రభుత్వం నాసిరకం మద్యం విక్రయించి ప్రజల ప్రాణాలు కు హాని కలిగిస్తే ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ఆదేశాలను తుంగలో తొక్కుతూ వాడవాడలా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నా, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై మండల వ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. తమ గ్రామంలో బెల్ట్ వద్దంటూ మహిళలు కూడా నిరసనకు దిగేందుకు సిద్ధమవుతున్నట్టు పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఇకనైనా ఎక్సైజ్ శాఖ స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్టు షాపు కూల్ డ్రింక్ షాపులను ఎత్తివేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా కృష్ణ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు సిపిఆర్ కళ్యాణమండపం లో కృష్ణ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల 17 వార్షికోత్సవ వేడుకలుఎంతో సందడిగా జరిగాయి. ఈ వేడుకలకువిక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ అల్లం శ్రీనివాసరావు,కృష్ణ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఆర్వి కృష్ణారెడ్డి , ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , డైరెక్టర్ రానా ప్రమోద్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరైజ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా వియస్‌యూ వైస్ చాన్సలర్ అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ కృష్ణ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు17 సంవత్సరాలుగా కృష్ణ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులకుసేవలందించడం అభినందనీయమన్నారు. లాంగ్ రన్ కలిగిన ఈ కళాశాలలో ప్రారంభ దశ నుంచి ఉన్న అధ్యాపకులు ఇప్పటికీ పనిచేస్తుండడంకళాశాల గొప్ప సేవలకు నిదర్శనమన్నారు.కృష్ణ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఆర్వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కృష్ణ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసరావు రావడం ఎంతో సంతోషకరమన్నారు.కృష్ణ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల17 సంవత్సరాలుగా విద్యార్థులకు అత్యుత్తమ సేవలు అందిస్తుందని తెలిపారు. ఇటీవల తమ కళాశాలకు ఎన్ఏఏసీ బి ++ గ్రేడ్ రావడం.. కళాశాలలో నాణ్యమైన సేవలకు నిదర్శనం తెలిపారు.నెల్లూరు జిల్లాలో అన్ ఎయిడెడ్ కళాశాలల్లో తమ కళాశాలకే మొదట న్యాక్ గుర్తింపు దక్కడం ఎంతో గర్వంగా ఉందన్నారు.భవిష్యత్తులో కృష్ణ చైతన్య విద్యాసంస్థలనుమరింత ఉన్నత స్థానాలకుతీసుకు వెళ్లడమేలక్ష్యమన్నారు.ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ కృష్ణ చైతన్య విద్యాసంస్థలను ప్రారంభించి 27 సంవత్సరాల అయిందని అందులో భాగంగా కృష్ణ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రారంభించి 17 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నామని తెలిపారు.కళాశాల వార్షికోత్సవ వేడుకలకు విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ అల్లం శ్రీనివాస రావురావడంఎంతో సంతోషంగా ఉందన్నారు.అల్లంశ్రీనివాసరావు సారథ్యంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ భవిష్యత్తులోమరింత ఉన్నతంగా వెలుగొందాలని ఆకాంక్షించారు.తమ కళాశాల న్యాక్ %దీ%ంం గ్రేడ్ ను సొంతం చేసుకోవడం ఎంతో సంతోషకరమని భవిష్యత్తులో న్యాక్ ఏ ప్లస్ ప్లస్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కృష్ణ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగాతమ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్స్లర్ అల్లం శ్రీనివాసరావును అధ్యాపకసిబ్బందిఘనంగా సన్మానించారు. అనంతరం పీజీలో యూనివర్సిటీ మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు వైస్ ఛాన్సర్ అల్లం శ్రీనివాసరావు గోల్డ్ మెడల్ అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమం లో పీజీ కళాశాల డీన్ జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ యం ప్రసాద్,హెచ్ ఓడిలు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటిజం వ్యాధిపై అవగాహన : సామాజికవేత్త మాలకొండా రెడ్డి

విశాలాంధ్ర-జలదంకి : ఆటిజం వ్యాధిపై అవగాహన పెంచుకొని పిల్లలను సంరక్షించుకోవాలని సామాజికవేత్త మాలకొండా రెడ్డి కోరారు. బిడ్డ పుట్టినప్పట్నుంచీ ప్రతీరోజూ ఏదో ఓ కొత్త విషయం నేర్చుకుంటారు. పాకడం, నిలబడడం, బోర్లా పడడం ఇలా ప్రతీది తల్లిదండ్రులకి ముచ్చటే. కానీ, కొంతమందిలో అలాంటి లక్షణాలు కనిపించవని,అందరి పిల్లల్లా వారు యాక్టివ్‌గా ఉండరని,ఓ మూలన ఉంటారనీ, బాధపడుతుంటారనీ,దీనికి కారణం ఆటిజమ్ అయి ఉంటుందని మాలకొండారెడ్డి తెలిపారు. చిన్నారులలో ఈ వ్యాధి లక్షణాలు ఏడాది లోపు నుంచే కనబడినా నాలుగేళ్ల వరకూ మనం గుర్తించలేమని, ఈ సమయంలో వ్యాధి తీవ్రత ఎక్కువవుతుందన్నారు. శిశువుకు 3 నెలలు వచ్చినప్పటి నుంచే తల్లిని గుర్తుపట్టడం,చూపుతో చూపు కలుపటం, కళ్లలో కళ్లు పెట్టి నవ్వితే నవ్వటం చిన్నారులతో ఉంటుందన్నారు. అయితే 'ఆటిజం' పిల్లల్లో చూపు మామూలుగానే ఉంటుంది కానీ తల్లిదండ్రులను గుర్తుపట్టలేరు. వినికిడి సాధారణంగానే ఉంటుంది. కానీ పేరు పెట్టి పిలిస్తే మన వైపు చూడరు. 'ఆటిజం'లో ఇదొక ప్రధాన లక్షణం అన్నారు. మన దేశంలో దాదాపు 2 శాతం పిల్లలు ఈ రకమైన జబ్బుతో బాధపడుతున్నారని, చిన్నారుల్లో మానసిక ఎదుగుదల లోపం తల్లిదండ్రులకు శాపంగా మారుతోందన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, ఆటిజం అనేది మెదడు అభివృద్ధిని ప్రభావితం చేసే రుగ్మతల్లో ఒకటి అని,ఇది అనేక రకాల లక్షణాల ద్వారా బయటపడుతుందన్నారు.నిద్రలేమి, స్వీయ-గాయాల వంటి సమస్యాత్మక ప్రవర్తనలతో పాటు, ఆటిజంతో బాధపడుతున్న వ్యక్తులు తరచుగా మూర్ఛ, నిరాశ, ఆందోళన, హైపర్యాక్టివిటీ డిజార్డర్ వంటి రుగ్మతలను కలిగి ఉంటారన్నారు.ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఏప్రిల్ 2వ తేదీని అంతర్జాతీయ ఆటిజం అవగాహన దినంగా ప్రకటించిందన్నారు. 2007వ సంవత్సరం డిసెంబర్ 18వ తేదీన ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ చేసిన తీర్మానం మేరకు 2008వ సంవత్సరం నుంచి ఏటా ఏప్రిల్ 2 తేదీన ఈ కార్యక్రమం జరుగుతోంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రతి వంద మందిలో ఒక్కరు ఈ సమస్యతో బాధ పడుతున్నట్లు తెలిపిందని, మగ పిల్లల్లోనే ఈ సమస్య ఎక్కువగా ఉందని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.2025 ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం థీమ్ " నాడీ వైవిధ్యాన్ని అభివృద్ధి చేయడం ". ఈ సంవత్సరం ఎజెండా ఆటిజంతో బాధపడుతున్న వ్యక్తుల సమస్యలను వినడం, అర్థం చేసుకోవడం,వారి నుండి నేర్చుకోవడం వారి జీవితాలను మరింత మెరుగు పర్చడం వంటి విషయా లపై దృష్టి పెడుతుందన్నారు.ఆటిజంతో బాధపడుతున్న పిల్లలను దూరంగా వుంచ కూడదనీ ,వారిని అర్థం చేసుకొని,వ్యాధి తొలి దశలో గుర్తిస్తే చికిత్స సాధ్యమే నని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారన్నారు.

ప్రజల్లో లౌకికత్వ భావనలు పెరగాలి

రంజాన్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణలో ఎం.హామీద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచురితమైన రంజాన్ ప్రత్యేక సంచిక ను నెల్లూరు అర్బన్ ఎంఈఓ అబ్దుల్ హమీద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా లౌకికత్వాన్ని పెంపొందించడంలో భాగంగా ప్రత్యేక సంచికలకు వేసి ప్రజల ఐక్యతకు కృషి చేయడం అభినందనీయమన్నారు. జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ ఆవాజ్ నిర్దేశించిన అభివృద్ధి భద్రతా లౌకికత్వం సూత్రాలకు కట్టుబడి అవాజ్ మైనారిటీ డెవలప్మెంట్ ఫోరం పనిచేస్తుందని అందులో భాగంగానే లౌకికత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తుందన్నారు. రాబోవు రోజుల్లో కూడా మరిన్ని సంచికలు వేసి తద్వారా మైనారిటీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సంచికకు ఆర్థికంగా, హార్దికంగా, వ్యాసాలు ఇచ్చిన వారందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి బుక్ హౌస్ ఇంచార్జీ కె. అరుణ, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, మహమ్మద్ సర్దార్ అహ్మద్, షేక్ ఫయాజ్, పఠాన్ షబ్బీర్ బాషా, షేక్ చాన్ బాషా, మాలకొప్రజల్లో లౌకికత్వం పెరగాలిరంజాన్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ లో ఎం హామీద్ విశాధ్రలాంధ్ర బ్యూరో నెల్లూరు ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచురితమైన రంజాన్ ప్రత్యేక సంచిక ను నెల్లూరు అర్బన్ ఎంఈఓ అబ్దుల్ హమీద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా లౌకికత్వాన్ని పెంపొందించడంలో భాగంగా ప్రత్యేక సంచికలకు వేసి ప్రజల ఐక్యతకు కృషి చేయడం అభినందనీయమన్నారు. జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ ఆవాజ్ నిర్దేశించిన అభివృద్ధి భద్రతా లౌకికత్వం సూత్రాలకు కట్టుబడి అవాజ్ మైనారిటీ డెవలప్మెంట్ ఫోరం పనిచేస్తుందని అందులో భాగంగానే లౌకికత్వాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తుందన్నారు. రాబోవు రోజుల్లో కూడా మరిన్ని సంచికలు వేసి తద్వారా మైనారిటీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సంచికకు ఆర్థికంగా, హార్దికంగా, వ్యాసాలు ఇచ్చిన వారందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి బుక్ హౌస్ ఇంచార్జీ కె. అరుణ, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, మహమ్మద్ సర్దార్ అహ్మద్, షేక్ ఫయాజ్, పఠాన్ షబ్బీర్ బాషా, షేక్ చాన్ బాషా, మాలకొండయ్య పాల్గొన్నారు.